క్లుప్తంగా

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు


పూజలందుకుంటున్న స్వామివారు

శ్రీకాకుళం కల్చరల్: గుజరాతి పేటలోని జగన్నాథ స్వామి ఆలయంలో శక్తిపథ ఆంజనేయస్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు పెంట సోదరుల ఆధ్వర్యంలో అష్టోత్తర శతనామాలతో పూజలు చేశారు.
ఎచ్చెర్ల: ఎచ్చెర్లలోని ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు చేపట్టి ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

పెదలింగాలవలసలో స్వామిత్వ సర్వే


సర్వే చేస్తున్న సిబ్బంది

లావేరు: మండలంలోని పెదలింగాలవలసలో మంగళవారం స్వామిత్వ న్యూ అప్రోచ్ గ్రౌండ్ ట్రూతింగ్ సర్వే చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి ఎం.రమణ, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు గ్రామంలో ఇళ్లు, ప్రభుత్వ కార్యాలయాల స్థితిగతులను పరిశీలించారు. గ్రామ కంఠం, జిరాయితీలు, పోరంబోకు భూముల వివరాలు నమోదు చేశారు.

ఆక్రమణదారులపై క్రిమినల్ చర్యలు

ఎచ్చెర్ల క్యాంపస్: మండలంలో పలు గ్రామాల్లో ప్రభుత్వ భూములు, చెరువులు, సాగునీటి కాలువలు, పీడబ్ల్యూడీ, ఆర్అండ్బీ భూముల ఆక్రమణలకు గురవుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తహశీల్దార్ వై.సత్యనారాయణ హెచ్చరించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ భూములు ఆక్రమించినట్లు గుర్తిస్తే భూమి స్వాధీనం చేసుకోవటంతోపాటు సదరు వ్యక్తులపై కేసులు పెడతామన్నారు. ఆక్రమణదారులు స్వచ్ఛందంగా స్థలాలను ప్రభుత్వానికి అప్పగించాలన్నారు. ఈ విషయంలో ఎటువంటి వారినీ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

విజయగణపతి ఆలయంలో హోమం


గణపతి హోమం చేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పాలకొండ రోడ్డులో విజయగణపతి ఆలయంలో మంగళవారం జ్యేష్ఠశుద్ధ చవితి సందర్భంగా గణపతి హోమం నిర్వహించారు. అంతకుముందు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అర్చకులు పెంట శ్రీధర్‌శర్మ, సూర్యనగేష్ శర్మల ఆధ్వర్యంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. వేసవి నేపథ్యంలో భక్తుల దాహార్తి తీర్చేందుకు మజ్జిగ పంపిణీ చేశారు.

శ్రీకాంత్‌కు పురస్కారం


అవార్డు అందుకుంటున్న శ్రీకాంత్

శ్రీకాకుళం కల్చరల్: నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఢిల్లీలో స్పీకర్స్ హాల్ కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో సోమవారం జరిగిన కార్యక్రమంలో శివశ్రీ నృత్య కళానికేతన్ గురువు రఘుపాత్రుని శ్రీకాంత్‌కు ఎన్టీఆర్ పురస్కార్ అవార్డుతో సత్కరించారు. ఆంధ్ర సంస్కృతి కేంద్రం, ఎన్టీఆర్ సెంటినరీ సెలబ్రేషన్స్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శ్రీకాంత్ శిష్య బృందం అద్భుత నాట్య ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. శ్రీకాంత్‌తోపాటుగా నృత్య ప్రదర్శన ఇచ్చిన ఎస్.ఎస్.కౌండిన్య, పి.బాలచందర్, ఓలేటి శాశ్వత ఐశ్వర్య, సాహిత్య సౌమ్య, మండా గాయత్రి, వర్షిత, డి.హిమబిందు, బి.శ్రీకళ, కె.నేహా పట్నాయక్, డి.ప్రణవి, బి.కాలజారామ్, బి.లలిత, ఐ.సుష్మాలను ఎన్టీఆర్ పురస్కార్‌తో సత్కరించారు.

వలంటీర్ల సేవలు అభినందనీయం

● వలంటీర్ల సన్మాన కార్యక్రమంలో మంత్రి ధర్మాన


గార: వలంటీరును సన్మానిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

గార: వలంటీర్ల సేవలు అభినందనీయమని, అందుకే ఏడాదికోసారి సన్మానిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. మంగళవారం గార మండలం పూసర్లపాడు సచివాలయం వద్ద గార, పూసర్లపాడు, శాలిహుండం సచివాలయ పరిధిలోని వలంటీర్లను సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వలంటీర్లు కుటుంబ సభ్యుల్లా కలిసి పనిచేస్తున్నారన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తున్నారని, అందుకు అభినందిస్తున్నామని చెప్పారు. చంద్రబాబు మొదట్లో వలంటీర్లు పార్టీ వారని, మూటలు మోసేవారని, అధికారంలో తీసేస్తామని ఓసారి, వలంటీరు వ్యవస్థ కొనసాగిస్తామని మరోసారి మాటలు మార్చుతున్నారని, మీరంతా గమనించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గొండు రఘురామ్, ఎంపీడీఓ శిమ్మ రామ్మోహనరావు, సర్పంచ్‌లు మార్పు పృథ్వీరాజ్, అరవల కల్పన, గొల్లంగి ఆరుద్ర తదితరులు పాల్గొన్నారు.
ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేట గ్రామ సచివాలయంలో మంగళవారం వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి హాజరై 21 మంది వలంటీర్లకు సన్మానం చేసి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గ్రామ వలంటీర్ వ్యవస్థపై పెట్టుకున్న నమ్మకానికి తగ్గట్టుగా సేవలు అందించాలని కోరారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కుమార్ పట్నాయక్, సర్పంచ్ కొత్తకోట పూర్ణచంద్రరావు, నాయకులు బెండు రామారావు, సచివాలయ ఉద్యోగులు గోవింద్, రేవతి తదితరులు పాల్గొన్నారు.
రణస్థలం: మండలంలోని మరువాడ సచివాలయ పరిధిలోని మరువాడ, ఎస్.జి.ఆర్.పురం పంచాయతీలకు చెందిన వలంటీర్లకు ఆయా సర్పంచ్‌లు జక్కంపూడి అచ్చిరాజు, మైలపల్లి పైడమ్మలు సత్కరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బైరి తేజ, మరువాడ ఎంపీటీసీ ఉప్పాడ అప్పన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు పిల్ల తాత తదితరులు పాల్గొన్నారు.
జి.సిగడాం: వలంటీర్ల సేవలు అభినందనీయమని వైఎస్సార్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బూరాడ వెంకటరమణ, వ్యవసాయశాఖ సలహా మండలి చైర్మన్ మక్క వెంకటిసాయి అన్నారు. ఆనందపురం, వాండ్రంగి గ్రామ సచివాలయాల్లో మంగళవారం వలంటీర్లను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎస్.శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు చిత్తిరి మోహన్, పేడాడ శ్రీరామమూర్తి, ఇ.గోవిందరావు, సర్పంచులు సాకేటి నాగరాజు, చిత్తిరి మంజు, వడిశ మహేశ్వరరావు, రామారావు, శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు వడగా గౌరీశంకరావు, పైల జయరాం, తూటిక స్వాతి, సచివాలయం సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేటలో వలంటీర్లను సన్మానిస్తున్న ఎంపీపీ చిరంజీవి, అధికారులు


రణస్థలం: మరువాడ సచివాలయంలో వలంటీర్లను సన్మానిస్తున్న దృశ్యం


జి.సిగడాం: ఆనందపురంలో వలంటీర్లను సన్మానిస్తున్న నాయకులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

● గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే కిరణ్‌కుమార్


సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్ : అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ పథకాలను వర్తింపజేస్తున్నట్లు ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ తెలిపారు. కొత్తపేట గ్రామ సచివాలయం పరిధిలోని కొంచాలకుర్మయ్యపేట, బమ్మిడివానిపేట గ్రామాల్లో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును పరిశీలించారు. ప్రజల అభిప్రాయాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రేషన్ కార్డు వారీగా అందుతున్న సంక్షేమ పథకాల వివరాలతో కూడిన బ్రోచర్లు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ సచివాలయం, వలంటీర్ వ్యవస్థ ద్వారా అర్హులను గుర్తించి లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. నవరత్నాలుతో పాటు ఇతర ప్రభుత్వ పథకాల మంజూరులో కులం, మతం, వర్గం, పార్టీ చూడకుండా, జాప్యం లేకుండా పారదర్శకంగా వ్యవహరిస్తున్నట్లు చెప్పారు. ఫోన్ ద్వారా స్పందనకు సమస్య తెలియజేసే సౌకర్యం కల్పించామన్నారు. మరో 40 ఏళ్లు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్య మంత్రిగా కొనసాగుతారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ మొదలవలస చిరంజీవి, మండల ప్రత్యేక ఆహ్వానితులు మాడుగుల మురళీధర్‌బాబా, ఎస్ఎంపురం పీఏసీఎస్ అధ్యక్షులుడు సనపల నారాయణరావు, జేసీఎస్ ఇన్‌చార్జి మూగి శ్రీరాములు, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ నక్క కృష్ణమూర్తి, నాయకులు బెండు రామారావు, సర్పంచ్ బోర సరోజనమ్మ, స్థానిక నాయకులు బోర గన్నయ్య రెడ్డి, మెట్ట దాలినాయుడు, బచ్చు మల్లేషురెడ్డి, బచ్చు నర్సింగరెడ్డి, ఉప్పాడ హరిరెడ్డి, ఎంపీడీఓ కుమార్ పట్నాయక్, హౌసింగ్ ఏఈ రాజేంద్రప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ దివ్య, ఎలక్ట్రికల్ ఏఈ హరికృష్ణ, పీఆర్ ఏఈ సూర్యచంద్ర, వెలుగు ఏపీఎం రామ్మూర్తి, ఉపాధి ఏపీఓ శోభాదేవి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో రాష్ట్రం


వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న లుకలాపు అప్పలనాయుడు

లావేరు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వ నాలుగేళ్ల పాలనలో సీఎం జగన్‌మోహనరెడ్డి అనేక సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఏఎంసీ మాజీ డైరెక్టర్ లుకలాపు అప్పలనాయుడు అన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చి నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా లింగాలవలసలోని జగనన్న ప్రజాసేవ కార్యాలయంలో మంగళవారం దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థల ద్వారా పార్టీలకు అతీతంగా పథకాలు మంజూరవుతున్నాయని చెప్పారు. రాబోయే ఎన్నికల్లోనూ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ఎన్నిక కావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో గోవిందపురం మాజీ సర్పంచ్ గొర్లె రామినాయుడు, వార్డు మెంబరు ఇప్పిలి కృష్ణ, నాయకులు లుకలాపు లక్ష్మణరావు, దన్నాన రాంబాబు, జగ్గరోతు రాము, మీసాల నారాయణరావు, చందక నాగరాజు, రామారావు, పతివాడు గురునాయుడు, బొబ్బాది అప్పలనాయుడు పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన న్యాయవాదులు


జస్టిస్ గోపాలకృష్ణతో న్యాయవాదులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాలకృష్ణ జిల్లాకు వచ్చిన సందర్భంగా ఆర్అండ్బీ వసతి గృహంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ని సూర్యారావు, ఏపీ బీసీ న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆగూరు ఉమామహేశ్వరరావు, చౌదరి లక్ష్మణరావులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. న్యాయమూర్తిని కలిసిన వారిలో బీసీ న్యాయవాదులు బి.వి.రమణ, కె.అన్నంనాయుడు, బొత్స సుదర్శన్, జిల్లా బార్ అసోసియేషన్ కార్యదర్శి పొన్నాడ రాము, ఎల్.నారాయణ, భవానీప్రసాద్, హరిప్రియ, వాన కృష్ణచంద్, కె.ఆఫీసునాయుడు, కె.తిరుమలరావు, టి.రాధాకృష్ణ, పి.వి.ఆర్.దాయాల్, పి.వి.రమణారావు, మామిడి క్రాంతి, పి.సీతన్నాయుడు, ఎస్.వి.శేషగిరిరావు, కె.సుభాష్, ఖగేంద్ర, ఎస్.వెంకటరావు, బి.జగదీశ్వరరావు, టి.చంద్రశేఖరరావు, కె.జీవరత్నం, మల్లిబాబు, జనార్దనరావు, గొర్లె రామారావు, బి.నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

చిన్నారులకు నైతిక విలువల బోధన

శ్రీకాకుళం కల్చరల్: బలగ నాగావళి తీరంలో బాల త్రిపుర కాలభైరవ పీఠం దేవాలయంలో మంగళవారం వేసవి సెలవుల సందర్భంగా చిన్నారులకు నైతిక విలువలపై ప్రత్యేక తరగతులు నిర్వహించారు. పీఠం గురూజీ గణేష్ ఆధ్వర్యంలె చిన్నారులకు నెలరోజుల పాటు హైందవ సంప్రదాయం, భగవద్గీత, నిత్య పూజా విధానం, ధ్యానం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల చిన్నారులు హాజరుకావాలని కోరారు.

క్రికెట్ టోర్నీ విజేత రాగోలు

ఆమదాలవలస రూరల్: క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల ఉత్సాహంతోపాటు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని వైఎస్సార్‌సీపీ నాయకులు సువ్వారి గాంధీ అన్నారు. మండలంలో చీమలవలస గ్రామంలో రెండు వారాలపాటు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు మంగళవారం బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో 24 క్రికెట్ జట్లు పాల్గొనగా రాగోలు జట్టు ప్రథమ, చీమలవలస కాలనీ ద్వితీయ, చీమలవలస తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సువ్వారి గాంధీ మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉద్యోగవకాశాలు మెరుగుపడతాయన్నారు. క్రీడాపోటీల్లో గెలుపు, ఓటమిలను ఒక్కటిగా భావించాలని సూచించారు.

అణువిద్యుత్ పరిసర గ్రామాల్లో అభివృద్ధి పనులు


సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

రణస్థలం: కొవ్వాడ అణు విద్యుత్ పరిసర గ్రామాల్లో సామాజిక కార్పొరేట్ బాధ్యతగా అభివృద్ధి పనులు చేపట్టాలని పలు గ్రామాల సర్పంచ్‌లు అణువిద్యుత్ అధికారులకు ప్రతిపాదించినట్లు రణస్థలం తహసీల్దార్ సనపల కిరణ్‌కుమార్, ఎంపీడీఓ వి.ధనుంజయరావు తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం అణువిద్యుత్ అధికారులు, పలు గ్రామాల సర్పంచులతో కొవ్వాడ అణువిద్యుత్ సీఆర్ఎస్ పనుల్లో భాగంగా గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చ నిర్వహించారు. అణు విద్యుత్ ప్లాంట్ సమీప పంచాయతీలైన అల్లివలస, కోటపాలెం, మరువాడ, జీరుపాలెం, మెంటాడ, నారువ, సీహెచ్.రాజాం, కొచ్చెర్ల కాకుండా సీఎస్ఆర్ పనులు ఎక్కడో దూరప్రాంత గ్రామాల్లో చేస్తుండడం సరికాదని సర్పంచ్‌లు అణువిద్యుత్ అధికారులను ప్రశ్నించారు. దీనిపై కొవ్వాడ అణువిద్యుత్ చీఫ్ ఇంజినీర్ బంగారయ్య శెట్టి మాట్లాడుతూ అన్ని గ్రామాల్లోనూ అభివృద్ధి పనులు చేస్తున్నామని, సీఎస్ఆర్ నిబంధనలు ప్రకారం ఒకేసారి ఎక్కువ పనులు చేయలేమని స్పష్టం చేశారు. అవసరమైన పనులు ఒక్కొక్కటిగా ప్రతిపాదిస్తే దశల వారీగా చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మైలపల్లి కామరాజు, పిల్ల తాత, యర్రయ్య, రాము, మరువాడ సర్పంచ్ జక్కంపూడి అచ్చిబాబు, ఎస్.జి.ఆర్.పురం ఎంపీటీసీ ఉప్పాడ అప్పన్న, అణువిద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజలు


అమ్మవారికి పూజలు చేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: పాతశ్రీకాకుళంలో పెద్దమ్మతల్లి ఆలయ 10వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహదాత విబూది సూరిబాబు దంపతుల ఆధ్వర్యంలో అర్చకులు దుర్గారావు, ఆలయ కమిటీ సభ్యులు గోత్రనామాలతో పూజలు చేశారు. ధూపదీప నైవేద్యాలతో ముడ్రాటలు సమర్పించారు.

ప్రేమించిన యువతితోనే పెళ్లి

శ్రీకాకుళం క్రైమ్: సంతకవిటికి చెందిన ఓ యువకుడు ఉద్యోగరీత్యా ముంబయిలో ఏడాదిన్నరగా ఓ కంపెనీలో చార్టెడ్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్నాడు. అదే కంపెనీలో ముంబయికి చెందిన యువతిని ప్రేమించాడు. ఈలోగా యువకుడి తల్లిదండ్రులు శ్రీకాకుళానికి చెందిన మరో యువతితో నగరంలో నిశ్చితార్థం జరుపుతుండగా అప్పటికే అక్కడికి చేరుకున్న ముంబయి యువతి అడ్డుకుంది. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మంగళవారం ఇరువైపులా పెద్దల సమక్షంలో యువకుడు తాను ప్రేమించిన యువతితోనే వివాహానికి అంగీకరించినట్లు ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ ప్రవల్లిక చెప్పారు. మరో రెండు రోజుల్లో ఇద్దరూ రిజిస్టర్ మ్యారేజ్ చేసుకుంటారని తెలిపారు.

డైట్ సూపరింటెండెంట్ మృతి

గార: వమరవల్లి ప్రభుత్వ డైట్ సూపరింటెండెంట్ కుప్పిలి శివప్రసాద్(53) గుండెపోటుతో మృతిచెందారు. కుటుంబ సభ్యులతో కలిసి షిర్డీ వెళ్లి తిరిగి వస్తుండగా మంగళవారం గుండెపోటుకు గురయ్యారు. ఈయన స్వస్థలం విజయనగరం. శివప్రసాద్ మృతిపట్ల సిబ్బంది సంతాపం తెలియజేశారు.

వేసవి విజ్ఞాన శిబిరాలతో సృజనాత్మకత


శ్రీకాకుళం అర్బన్: లేఖ రాయడంపై అవగాహన కలిగిస్తున్న సాయికృష్ణారావు


ఎచ్చెర్ల క్యాంపస్: పద్యాల పోటీల్లో విద్యార్థులు

శ్రీకాకుళం అర్బన్: విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించేందుకు వేసవి విజ్ఞాన శిబిరాలు దోహదపడతాయని రిసోర్స్‌పర్సన్ కె.ఆదిత్య అన్నారు. బలగ శాఖా గ్రంథాలయంలో మంగళవారం నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరంలో పాల్గొని గణితంలో మెలకువలు నేర్పించారు. అనంతరం క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రజెంట్ థింగ్స్ లెర్న్ ఇంగ్లీష్ ఈజీ అండ్ ఇంపార్టెంట్ ఆఫ్ రీడింగ్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి పి.ఉగ్రసేను, సహాయకులు కె.అనిత పాల్గొన్నారు.
శ్రీకాకుళం అర్బన్: తెలుగు వ్యాకరణంతో పాటు ఉత్తరం రాయడం ఎలా అనే అంశంపై ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎస్.సాయికృష్ణారావు శ్రీకాకుళం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చిన్నారులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఉపాధ్యాయురాలు టి.ఎర్రమ్మ చిత్రలేఖనంలో మెలకువలు వివరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి వి.వి.జి.శంకరరావు, లైబ్రేరియన్ ఎస్.వి.రమణమూర్తి, పి.భానుమతి, పి.రామ్మోహన్, పి.ఈశ్వరరావు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.
ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల గ్రంథాలయంలో విద్యార్థులకు వేమన, సుమతీ శతకాల పద్యాల పోటీలు నిర్వహించారు. జరుగుళ్ల వేణుమాధవి, కోమలి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. లైబ్రేరియన్ ఎం.నీలమ్మ విజేతలకు బహుమతులు అందజేశారు.
రణస్థలం: విద్యార్థులు అధిక శాతం టీవీలు, మొబైల్స్‌తో గడపడం వల్ల మానసికోల్లాసం కలిగే ఆటలకు దూరమౌతున్నారని రణస్థలం శాఖా గ్రంథాలయాధికారి పి.వరలక్ష్మి తెలిపారు. రణస్థలం శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా ఆటపాటల వల్ల చేకూరే మేలు వివరించారు. అనంతరం క్యారమ్స్, చెస్, కుర్చీ, ఖోఖో ఆటలు ఆడించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు డి.కృష్ణారావు, ఆర్.ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.
ఎచ్చెర్ల: ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మిథిలా విద్యాలయం ప్రిన్సిపాల్ ముద్దాడ ఇందుమతి సూచించారు. ధర్మవరం శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జన, మురుగునీరు నిల్వ ల్ల దోమలు, ఈగలు బెడద పెరిగి అంటువ్యాధులు వ్యాపించే అవకాశముందన్నారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎం.చంద్రశేఖరరావు, సహాయకులు బి.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మోటార్లు తీస్తేనే కుళాయి నీరు


స్థానికులతో మాట్లాడుతున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): తాగునీటి సమస్య పరిష్కారం కావాలంటే కుళాయిలకు మోటార్లు తీయాలని, అప్పుడే చివరి ఇంటివరకు తాగునీరు అందుతుందని వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. శ్రీకాకుళం కార్పొరేషన్ పరిధిలోని పెద్దపాడులో తాగునీటి సమస్య ఉందని మంగళవారం స్థానికులు యువనేత దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించి కార్పొరేషన్ అధికారులు డీఈ రమణమూర్తితో వెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీటి సమస్యలు లేకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని సూచించారు. ఇప్పటికే జలజీవన్ మిషన్ 2.0 కింద ప్రతిపాదనలు పంపించామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, వైఎస్సార్ సీపీ నాయకులు, వలంటీర్లు పాల్గొన్నారు.

శరత్‌బాబు మృతి తీరని లోటు


శరత్‌బాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అయ్యప్పసేవాసమితి సభ్యులు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): అయ్యప్ప దీక్షను అందరికి తెలిసేలా చేసిన తొలి హీరో శరత్‌బాబు అని కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు అన్నారు. శ్రీకాకుళం నగరంలోని ఓ ప్రయివేటు కార్యాలయంలో అయ్యప్ప సేవా సమితి సభ్యుడు పొన్నాడ రుషి ఆధ్వర్యంలో మంగళవారం శరత్‌బాబు శ్రద్ధాంజలి సభ ఏర్పాటు చేశారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ శరత్‌బాబు మృతి సినీ అభిమానులకే కాకుండా అయ్యప్ప భక్తులకు తీరని లోటని పేర్కొన్నారు. జిల్లా ఖ్యాతిని నలు దిశలా వ్యాపింపజేసిన శరత్‌బాబు ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అయ్యప్ప సేవా సంస్థ సభ్యులు ట్రాఫిక్‌జామ్ శ్రీనుస్వామి, పాపారావు, కుమార్, గణేష్, ఈశ్వర్, ప్రకాష్, గుడ్ల దామోదర్, రెడ్డి, శివ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కుట్రలు ఇక సాగవు


సమావేశంలో మాట్లాడుతున్న వెంకటిసాయి

జి.సిగడాం: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే జమవుతున్నాయని, వీటిని చూసి టీడీపీ నాయకులు ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేయడం తగదని మండల వ్యవసాయశాఖ సలహా మండలి చైర్మన్ మక్క వెంకటిసాయి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బూరాడ వెంకటరమణ అన్నారు. మంగళవారం ఆబోతులపేట, ఆనందపురం, వాండ్రంగి గ్రామా ల్లో కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నారని చెప్పారు. పార్టీ విజయానికి కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని కోరారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ నాయకులు పేడాడ శ్రీరామమూర్తి, చిత్తిరి మోహన్, రామారావు పాల్గొన్నారు.

బాలల సమ్మర్ క్యాంప్ ప్రారంభం

శ్రీకాకుళం న్యూకాలనీ: బాలల సమ్మర్ క్యాంప్ మంగళవారం ప్రారంభమైంది. క్రియేటివ్ చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నగరంలోని యూటీఎఫ్ భవన్ వేదికగా వారం రోజులపాటు జరిగే వేసవి శిక్షణా శిబిరాలను ప్రముఖ రచయిత చింతాడ రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత బయట పడాలంటే అనువైన వేదిక అవసరమన్నారు. అటువంటి వేదికను మూడేళ్లగా అందిస్తున్న చింతాడ కృష్ణారావు మాస్టారు, అతని బృందాన్ని అభినందించారు. తొలిరోజు పొడుపు కథలు, దేశభక్తి గేయాలు, నీతివాక్యాలు, మ్యాజిక్ తదితర అంశాలపై బాలలకు అవగాహన కల్పించినట్టు క్రియేటివ్ చిల్డ్రన్స్ క్లబ్ కన్వీనర్ చింతాడ కృష్ణారావు చెప్పారు. బుధవారం పెయింటింగ్, డ్రాయింగ్, పేపర్‌క్రాఫ్ట్, ఆట-పాటలను నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సుమారు 75 మంది బాలబాలికలు పాల్గొనగా, పలువురు ఉపాధ్యాయులు హాజరై బాలలతో సాధన చేయించారు.